


# కంచి మేక

పాలసముద్రం లోంచి అప్పుడే వెలువడిన లక్ష్మీదేవిని, ఆకాశ గంగలో స్నానం చేసి వచ్చిన తడియారని రాజహంసని ఊహించుకోవడమే కానీ, తనెప్పుడూ చూడలేదు. కానీ, సాలార్‌జంగ్ మ్యూజియంలో పలచని ముసుగు లోని పాలరాతి శిల్పసుందరిని చూశా డతను. నీళ్ళలో తడిసి ముద్దయి శరీరానికి అతుక్కుపోయిన చీరతో శాంతి అలా ఉందనుకున్నాడు విశ్వం.

"సమయానికి దేవుడిలా వచ్చి రక్షించావు, బాబూ!" కృతజ్ఞతా పూర్వకంగా చేతు లెత్తి నమస్కరించ బోయారు రమణయ్య మేస్టారు.

"మీరు పెద్దలు. . ." చేతులు పట్టుకున్నాడు విశ్వం.

శాంతి మోకాళ్ళపై తల ఆన్చి వెక్కి వెక్కి ఏడుస్తూంది.

"అంత ఇష్టం లేని పెళ్ళి ఎందు కమ్మ చెయ్యటం?"

"ఇష్టమో కష్టమో సరిపెట్టుకోవాలి. గుర్రంలా ఎదిగి ఎన్నాళ్ళని ఇంట్లో కూర్చుంటుంది?"

"ఆడపిల్లలకి పెళ్ళిళ్ళు అవడ కష్టంగా ఉంటే వీళ్ళ తాహతుకి రాజకుమారులు రావాలనుకుంటే ఎలా?"

"ఇంకా నయం. ఆ అబ్బాయి సాహసం చేసి దూకాడు కనక కాని లేకుంటే ప్రాణం పోయేదే. అతను మన వెంకట్రామయ్యగారి మేనల్లుడట. ఆ భగవంతుడే అతని రూపంలో అడ్డు వచ్చాడు."

పైడిపాల

తేనెపట్టులా వచ్చి చేరుతున్న జనం ఎవరికి తోచినట్టు వాళ్ళు వ్యాఖ్యానిస్తున్నారు.

"నిజంగా సుబ్బులు బాఁ. . . మా విశ్వమే రాకపోతే అమ్మాయి ప్రాణం దక్కేది కాదు. ఎమ్. కామ్. పరీక్షలు రాసి సెలవులు గదా అని నిన్ననే చూడ టానికి వచ్చాడు. ఇంకా భోజనం అన్నా చెయ్యాలా. కను చీకటి పడుతూంది. కూర్చుని పిచ్చా పాటీ మాట్లాడుకుంటున్నాం. ఇంతలో 'దబ్' మని శబ్దం ఆ వెనక రమణయ్య కేకలూ వినిపించాయి

మా విశ్వం ఒక్క పరుగున మేడ దిగి ఆ పాంటూ, షర్టుతోనే ఉరికేశాడయ్యా. వీడి చొరవ చూస్తే సినిమా హీరో గుర్తు కొచ్చాడనుకో." లక్కుడికి చేరిన పక్కింటి సుబ్బులుతో తన మేనల్లుడి ఘనతను గర్వంగా చెప్పాడు వెంకట్రామయ్య.

"అల్లుణ్ణి మరీ పొగిడేస్తున్నావ్ కట్నం ఎగ్గొడదామనా?" సుబ్బులు వేళాకోళ మాడాడు.

"కట్నం గిట్నం అని గట్టిగా అనకు. జైల్లో తోసేస్తారు. అయినా మా అల్లుడు ఆదర్శవాదోయ్" అన్నాడు నవ్వుతూ వెంకట్రామయ్య.

"అసాధ్యుడివి. ముందు కాళ్ళకి బంధం వేస్తున్నావ్?" అంటూ సుబ్బులు శ్రుతి కలిపాడు.

"మాస్టారూ! ఆ రెండో పెళ్ళి గుర్నాథం సంబంధం వద్దని అది మొత్తు కోవడం, నువ్వు కూక లెయ్యడం నేను రోజూ వింటూనే ఉన్నాను దానికేం బుద్ధి వుంటూరాలు మరో ఏడాది ఆగి చేస్తావ్ పెళ్ళి అంతేకాని ఇష్టంలేనప్పుడు దాని గొంతు కోయడం ఎందుకు చెప్పు?" వెంకట్రామయ్య రమణయ్యని మందలించాడు.

"అది నువ్వు అర్థం చేసుకుంటుం దనుకున్నాను కానీ, ఇలా అఘాయిత్యం తల పెడుతుందనుకో లేదు. నా పరిస్థితి నీకు తెలుసు. ఉద్యోగంలో ఉన్నాను కనక ఆ పెద్ద పిల్లకిద్దరికీ అయిందనిపించాను. ఇప్పుడు నే నిచ్చే కట్నానికి గుర్నాథం కంటే గొప్పోడ్ని ఎలా తేగలను చెప్పు? ఇప్పుడీ విషయం తెలిస్తే ఆ సంబంధం కూడా చెడిపోతుంది. ఇంక దేనికి పెళ్ళయ్యే యోగం లేదేమో." బరువుగా నిట్టూర్చాడు రమణయ్య.

"మీ కభ్యంతరం లేకపోతే ఆ యోగాన్ని నేను కలిగిస్తాను." విశ్వం మాటలకి అటని వైపు అందరూ ఆశ్చర్యంగా చూశారు.

"అవును, మాస్టారూ, శాంతిని నేను పెళ్ళి చేసుకుంటాను."

"ఒరేయ్! ఇలాంటి సమయంలో వేళాకోళమట్రా?" వెంకట్రామయ్య తంపరపాటు సణుక్కుంటూ గదిమాడు.

"వేళాకోళం కాదు, మామయ్యా, నిజం. కట్నం తీసుకోకుండా పేదింటి పిల్లని వివాహం చేసుకోవా లని నా ఆశయం. శాంతిని చూసిన తరవాత ఆమె అన్ని విధాలా నాకు తగిందని పించింది. శాంతికి ఇష్టం అయితే. . ." శాంతి వైపు సాభిప్రాయంగా చూశాడు. శాంతి కళ్ళు ఆనందంగా మెరిశాయి.

"ఒరేయ్ విశ్వం! నీటిలో మునిగిన తరవాత నీకు మతి కాని చెడిందేమిట్రా? కావలంటే శాంతి పెళ్ళికి సహాయం చెయ్యి. అంతే కానీ లక్ష ఖరీదు చేసే లక్షణమైన పెళ్ళి కొడుకువి. ఇలా చెడిపోతానంటావేమిట్రా? ఆశయాలు, ఆదర్శాలు అంటూ సినిమా కబుర్లు చెప్పక నడు—తల తుడుచుకుని బట్టలు మార్చుకుందువు కాని." రుస రుస లాడాడు వెంకట్రామయ్య.

"మావయ్య మాటలు లెక్క చెయ్య కండి, మాస్టారూ! శాంతి అభిప్రాయం కనుక్కోండి. శాంతి కిష్టం అయితే ఈ పెళ్ళి ఖాయమే నా వెనక ఉన్న పెద్ద దిక్కు మా అమ్మే. మా అమ్మ నా మాట కాదనదు" విశ్వం నిర్ణయాన్ని విని ఇది 'కలా నిజమా' అని ఆశ్చర్య పోతున్నాడు రమణయ్య ఆగ్రహంతో వెంకట్రామయ్యకి మాట రావటం లేదు. విశ్వం వైపు క్రీగంట చూసి శాంతి లోనికి పరుగు తీసింది. తడిసిన బట్టలతో శాంతి తనూ. . . పెళ్ళిలో మంగళ స్నానాలు గుర్తు కొచ్చాయి విశ్వానికి

*　　*　　*

"రేపొద్దున ఐన్పే బాంకుపిరెంటుగా ఒప్పుతావు. నీ భార్య నీ స్టేటస్‌కి తగినట్లు ఉండొద్దూ? శాంతి థర్డ్ ఫారమ్ చదివి మానేసింది. హైక్లాస్ సొసైటీలో నీతోపాటు మూవ్ అవగలదా? అందు చేత ఇలాంటి పిచ్చి ఆదర్శాలు పెట్టు కుని జీవితాన్ని పాడుచేసుకోకు." వెంకట్రామయ్య గారి గారాలకూతురు రేఖ సొచ్చరించింది.

"బావా! చిన్నప్పట్నించి నిన్ను భర్తగా ఊహించుకున్నాను. నీ పక్కన నా స్థానంలో మరొకరు రావడం నేను సహించలేను. నువ్వు లేని నా జీవితానికి అర్థం లేదు. నా కన్యాయం చెయ్యకు, బావా!" రేఖ బతిమ లాడింది.

"రేఖను కాదంటే నీకూ—మాకూ మధ్య సంబంధం తెగి పోయినట్టే. ఈ ఇంటికీ ఆ ఇంటికీ రాక పోకలు బంద్ అయినట్టే. ఆలోచించుకో." వెంకట్రామయ్య బెదిరించాడు.

"నీ కింకా కుర్రతనం. ఈ వేడి చల్లారిన తరవాత లోకం అంటే ఏమిటో తెలుసుకుంటావు. సమాజం నీ డబ్బుని చూసి గౌరవిస్తుంది కానీ నీ ఆదర్శాన్ని చూసి కాదు." తల్లి సుందరమ్మ హిత బోధ చేసింది.

"అన్నయ్యా! లేని కుటుంబం లోంచి వచ్చిన పిల్లకి లేని బుద్ధులే వుంటాయి. డిగ్నిటీ ఉండదు." ఇంటర్ చదువుతున్న చెల్లెలు పాపని సలహా ఇచ్చింది.

ఎవరెన్ని రకాలుగా చెప్పినా విశ్వం నిర్ణయం మారలేదు.


"... ఈ నాటి వివాహ వ్యవస్థలో మార్పులు రావాలి. ఆడపిల్లల తండ్రుల గుండెల్లో మంటల్ని రగిలిస్తున్న వరకట్న దురాచారం మంట కలిసి పోవాలి. కన్నె పిల్లల కన్నుల్లోని కమ్మని కలల పంటల్ని కన్నీటిమయంగా కాక పన్నీటిమయంగా చేసే బాధ్యత యువకులది. ఈ ఆశయానికి నాందిగా నేను కట్నం తీసుకోనని మీ అందరి సమక్షంలో ప్రమాణం చేస్తున్నాను." యూనివర్సిటీవక్తృత్వపు పోటీలో తానిచ్చిన ఉపన్యాసం, ఆ నాడు ప్రేక్షకులు చేసిన కరతాళ ధ్వనులు తన చెవుల్లో, ఇప్పటికీ మార్మోగు తున్నాయి.

"ప్రైజు కోసం ప్రమాణం చేసి ప్రమాదంలో పడ్డాడోయ్ కుర్రాడు."

"ఉపన్యాసానికీ — ఆచరణకీ, ఆకాశానికీ భూమికీ ఉన్నంత దూరం."

[illegible] యూని వర్శిటీలో డయాస్ మీద ప్రైజు అందుకుంటున్నప్పుడు చేసిన కామెంట్లు ఇప్పుడు తన చిత్త శుద్ధికి ప్రశ్న మార్కు లేస్తున్నాయి.

ఆస్తి కంటే ఆత్మాభిమానమే ముఖ్యం. తన నిర్ణయం సరియైనదే శాంతి కేం తక్కువ? సహజమైన సౌందర్యం. . . స్వచ్ఛమైన హృదయం



పంతులు

చిత్రం — ఎస్. ఎస్. లక్ష్మి (హైదరాబాదు)



. . . చదువుకి మించిన సంస్కారం. ఒక దృఢమైన నిశ్చయానికి వచ్చాడు విశ్వం. ఓ శుభ ముహూర్తాన శాంతి మెళ్ళో మూడు ముళ్ళూ వేసి తన దాన్ని చేసుకున్నాడు.

* * *

పెళ్ళయిన మొదటి వారంలోనే హనీమూన్‌కి సరదా పడ్డాడు విశ్వం. నెల రోజుల పాటు మదరాసు, మహాబలిపురం, బెంగుళూరు, మైసూరుల లోని సుందర ప్రదేశాలన్నీ తిరిగొచ్చారు. దుబారా ఖర్చుల్ని వారించటం మినహా విశ్వం ప్రతిష్ఠకి భంగం కలిగేలా శాంతి ఎక్కడా ప్రవర్తించ లేదు. శాంతి భర్త ఆప్యాయతకి కరిగి పోతుంటే— విశ్వం శాంతి అభిమానానికీ, అనురాగానికీ పరవశించి పోయేవాడు.

ఉహ్ఁకూడా క్షణం శాంతిని విడిచి పెట్టి ఉండేవాడు కాదు విశ్వం. తన కోసం చిట్లపేక వేర్పుకుంటే—శాంతి కోసం తను దేవలయానికి వెళ్ళటం అలవాటు చేసుకున్నాడు. ప్రతి సాయం కాలం పార్కుకో, సినిమాకో, పక్కనున్న తోటకి షికారుకో విశ్వాన్ని శాంతిని



# ఇరాస్మిక్ అవలంబించే 'నిప్పు మరియు మంచు' పద్ధతి మూలంగా సాధ్యపడింది ఒక అనన్య సామాన్యమైన బ్లేడు

'నిప్పు మరియు మంచు'—పద్ధతి: ఇరాస్మిక్ స్టెయిన్‌లెస్‌ను అత్యంత శ్రేష్ఠమైన ఉక్కుతో చేసారు. అతి తీవ్రమైన ఉష్ణోగ్రతలకు గురిచేస్తారు, అంటే 1100 డిగ్రీలు సెంటిగ్రేడు నుంచి మైనస్ 70 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు. ఈ 'నిప్పు మరియు మంచు' పద్ధతితో సరిగ్గా అవసరమైన గట్టిదనం. ఈ బ్లేడు అంచును, శ్రద్ధతో పర్యవేక్షించి, నిశితంగా సానపట్టి, చర్మంతో, అతి సున్నితమైన అంచు వచ్చేవరకు పాలిష్ చేస్తారు.

ఆటోమేటిక్ జెట్ ద్వారా, సరిసమానంగా టిఫ్లాన్ చిమ్ముతారు—ప్రపంచంలోకల్లా ఎక్కువ ఖరీదు చేసే బ్లేడ్లలాగే. దాంతో నున్నగా గెడ్డం గీసుకోవచ్చు.

## ఇరాస్మిక్ స్టెయిన్‌లెస IS:7371
## గడ్డాన్ని అత్యంత నున్నగా గీసేటందుకు




అద్భుతమైన బ్లేడ్ అనువైన ధరలో

లింటాస్—ESB.2-203 TL (R)

"హుష్. . . మెల్లగా."

"మవ్వెన్ని చెప్పు. . . నేను దూరంగా ఉండలేను."

"కొన్నాళ్ళు ఓపిక పట్టు." విశ్వం అనునయం.

"అబ్బ. ఈ ఆనందం శాశ్వతంగా . . ." వినలేక పోయింది శాంతి. రేఖని జుట్టు పట్టుకుని బయటికి లాక్కొచ్చి చెంపలు వాయించా లన్నంత కోపం వచ్చింది. కానీ, విశ్వం పరువు కాపాడటం కోసం ఆవేశాన్ని అణచుకోక తప్పలేదు. వెళ్ళి మంచం మీద కుప్పలా కూలి పోయింది. కన్నీళ్ళతో దుప్పటి తడిసి పోయింది.

మర్నాడు రేఖ వెళ్ళిపోయింది. విశ్వం క్లబ్‌కి వెళ్ళడానికి సిద్ధం అవుతున్నాడు.

"మీతో కొంచెం మాట్లాడాలి." శాంతి గొంతులో సౌమ్యం లేదు.

విశ్వం అదిరి పడ్డాడు. ఆయన నిభాయించుకున్నాడు.

"అంత అర్జెంటా?"

"అవును. రేఖని మీ రెందుకు పెళ్ళి చేసుకో లేదు.?"

"ఇంటర్వ్యూ చేస్తున్నావా? నాకు నచ్చలేదు కనక."

"పెళ్ళయిన తరవాత నచ్చిందా?"

"ఓ. . . దాని చనువు చూసి నువ్వు అనుమానం పడుతున్నా వను కుంటాను." విషయాన్ని తేలిక పరచ టానికి ప్రయత్నించాడు

"అనుమానం కాదు. నిజం రాత్రి రేఖ గదిలోకి వెళ్ళడం నే చూశాను."

"లేదు. చూస్తే నువ్వీ మాట అని ఉండవు. రేఖే వచ్చి నన్ను లీసికెళ్ళింది. రేఖ పైలా వచ్చీన. వయస్సు ఉన్న పడుచు పిల్ల. ఇలాంటి అవకాశాన్ని మగతనం ఉన్న ఏ మగవాడూ జార విడుచుకోడు. దీని వల్ల నీ కేమీ నష్టం లేదుగా. నువ్వెందుకు బాధ పడి పోతున్నావ్."

"మీ హృదయంలో మరొకళ్ళకి స్థానం ఉండటం నేను సహించ లేను."

"నువ్వు పొరబడుతున్నవ్. నేను చేతి కందిన అదృష్టాన్ని జుర్రుకుంటున్నా నంతే."

"రేఖ జీవితాన్ని పాడు చెయ్యటం న్యాయం కాదు. రేఖ పెళ్ళయ్యాక భర్త కీ విషయం తెలిస్తే? పోనీ మీ భార్య గురించి మీ కెవరన్నా చెడ్డగా చెపితే మీ రెంత బాధ పడతారు?"

"నోర్ముయ్. నేను మగాణ్ణి. నా ఇష్టం వచ్చినట్టు చెల్లుతుందిక్కడ. నా ఆనందానికి అడ్డు రావటానికి ను వ్వెవరు? నిన్ను కేవలం జాలి పడి పెళ్ళి చేసుకున్నాను. అంతే కాని నా మీద అధికారం చెలాయించడానికి కాదు. నీ కిష్టమయితే ఉండు లేకపోతే పో ఇక్కడ్నించి. యూ గెటవుట్." విశ్వం కళ్ళు నిప్పుల్ని రాలుస్తున్నాయి. చరచరా వెళ్ళి స్కూటరు స్టార్టు చేశాడు.

* * *

"మానవత్యంతో ను వ్వే మని చెప్పావ్?" గుమ్మంలో అడుగు పెడుతూనే అన్నాడు విశ్వం.

"అర్జెంటుగా మాటాడే పని ఉం దంటే క్లబ్‌లో ఉంటారని చెప్పాను." కంఠం భయంతో రుద్ధ మయింది.

"నన్ను పరువుగా బ్రతక నివ్వడం నీ కిష్టం లేదన్న మాట." కళ్ళలోకి సూటిగా చూశాడు.

"మీ పరువు పాడు చెయ్యాలనే అభిప్రాయం నా కుంటే రేఖ సంగతే బయట పెట్టి ఉండేదాన్ని."

"ఏం బెదిరిస్తున్నావా? ఇలా సాధింపులతోనూ, సమస్యం తోనూ ఈ సంసారం సాగటం కష్టం. నే నీతో కాపరం చెయ్యలేను. నీ కెంత డబ్బు కావాలో చెప్పు— ఇస్తాను. తక్షణం ఇక్కడి నుంచి బయటికి వెళ్ళి పో."

"మీ డబ్బుని చూసి నే నీ పెళ్ళికి ఇష్టపడ లేదు. మీ సహృదయతని చూసి. కాని మీ రిలా మారిపోతా రనుకో లేదు." ఏడు పూ, కోపం మిళిత మైన స్వరం.

"అంటే? ఇప్పుడు నీ కంటికి రాక్షసుడిలా కనిపిస్తున్నానా? ఇలాంటి కల్లోటకుడితో నువ్వు కాపరం చెయ్య లేవు. పో... చెప్పు. యూ గెటవుట్. విడాకుల పత్రం పంపిస్తాను. సంతకం పెట్టు."

"నేను వెళ్ళను. ఈ ఇల్లు మీది కాదు. మనది. నేను పెళ్ళి విడాకులు తీసుకోడానికి చేసుకోలేదు."

"యూ డెవిల్! నాకు నీతులు చెప్తావా? నన్నెదిరిస్తావా?" శాంతి చెంప ఛెళ్ మంది.

"అవును. నేనేం తప్పు చేశానని వెళ్ళాలి?" శాంతి కళ్ళని రోషం, శోకం జమిలిగా ఆవహించాయి.

"ఛీ, కృతఘ్నురాలా! పాదాల దగ్గర చోటిస్తే నెత్తికెక్కాలను కున్నావా" జుట్టు పట్టుకొని వీపుమీద బలం కొద్దీ కొడుతున్నాడు. నోటి కొచ్చినట్లల్లా తిడు తున్నాడు.

చుట్టుపక్కల జనం ఈ రభసకి గేటు తెరచుకుని లోపలికి వచ్చారు. ఐనా భార్యా భర్తల మధ్యకి రావడానికి ఎవరూ సాహసించలేదు. పక్కింటి ఎల్. డి. సి. చైతన్య మాత్రం చూస్తూ సహించలేక పోయాడు. విసురుగా వెళ్ళి విశ్వం చెయ్యి పట్టుకున్నాడు.

"విశ్వంగారూ! ఇలా కలగజేసుకుం టున్నందుకు క్షమించండి. చదువూ, సంస్కారమూ ఉన్నవారు చెయ్యాల్సిన పని కాదిది."

"నా భార్యను నేను కొట్టుతాను. చంపు తాను—మధ్య నువ్వెవరివి?" విశ్వాన్ని పశుత్వం ఆవహించింది.

"మానవత్వం ఉన్న మనిషివి, ఆమె మీద మరో దెబ్బ వేశారంటే మర్యాద దక్కదు." తీవ్రంగా హెచ్చరించాడు చైతన్య. జనంవంక చూశాడు విశ్వం. చెయ్యెత్తితే ఊరుకునేలా లేరు వాళ్ళు.

"ఇకనేం? గాంగ్‌ని కూడా పోగేశా వన్నమాట" అంటూ విస్మపోయు స్థితిలో స్కూటర్ స్టార్టు చేసుకుని అక్కడ్నించి బయటపడ్డాడు విశ్వం.

* * *

వారంరోజుల్లో ఊరంతా పుకారు— చిలవలూ పలవలతో రకరకాల కథలు.

బాంకులో ఆఫీసరుగా పనిచేస్తున్న విశ్వం భార్య మంచిది కాదట! ఆమెకు పెళ్ళి కాక పూర్వం ఎవడితోనో సంబంధం ఉందట! అతగాడు రాసిన ఉత్తరం భర్త చేతికో పడిందట! భర్త నిజం చెప్పమని నిలదీస్తే తనని చంపేస్తున్నా డని గోల చేసిందట! ఇంటి పక్క చైతన్యకీ, ఆమెకీ కూడా సంబంధం ఉందట! అందుకే అతగాడు విశ్వం మీద తిరగ బడ్డాడట....

బాంకులో ... హైస్కూలులో... కాలేజీలో.... కిళ్ళీకొట్ల దగ్గర... ఇదే కథ— రకరకాల కథలుగా....

విశ్వం ఇరుగూ పొరుగూ కూడా చెప్పు కుంటున్నారు— 'ఆరోజు మనం విశ్వమే దుర్మార్గు డనుకున్నాం. ఈవిడంత గ్రంథసాంగురాలని మనకేం తెలుసు? ప్రియుడు రాసిన ఉత్తరాలు స్వయంగా తీసుకొచ్చి చూపించాడు గనుక మనకి నమ్మకం కుదిరింది. ఎంత పతివ్రతలా నటించింది?

"ఉత్తరాలు ఏగిట్టనివాళ్ళు రాశారేమో? శాంతి అలాంటిదంటే నమ్మలేక పోతున్నాం" అన్నారు శాంతి గురించి బాగా తెలిసిన కొంతమంది.

"నీకు సారధి తెలుసా?" ఓరోజు గుమ్మంలో కాలుపెడుతూనే అడిగాడు విశ్వం.

"సారధి! ఏ సారధి?" కలవరపడి పోయింది శాంతి.

"నటించకు. నీకు తెలిసిన సారధి— నీ ప్రియుడు. ఇదిగో చదువుకో ఉత్తరం" జేబులోంచి తీసిన కవరు మొహం మీదకు విసిరాడు.

"ఏమండీ! దయచేసి నామీద ఇలాంటి అపనిందలు వేయకండి. పెళ్ళికి పూర్వం

## హెల్త్ క్విజ్ - 33 ఫలితాలు

మొత్తం ఎంట్రీలు : 40

బహుమతులు : 2

బహుమతి పొందిన వారు:

1. పి. హైమవతి, శ్రీకాళహస్తి
2. బి. మోహనరావు, నరసాపురం


## హెల్త్ క్విజ్ - 34 ఫలితాలు

మొత్తం ఎంట్రీలు : 118

కరెక్ట ఎంట్రీలు : 30

బహుమతులు పొందిన వారు:

1. కె. రాధాకృష్ణమూర్తి, కొత్తపేట, గుంటూరు.
2. శ్రీమతి రజిత, బుచ్చయ్యతోట, గుంటూరు.
3. ఎ. సుబ్రహ్మణ్యం, మలకపేట, హైదరాబాదు.
4. కుమారి జి. శాంతశ్రీ, విద్యానగర్ మార్గ్, బొంబాయి.
5. ఎస్. రాధాకృష్ణ, బ్రాహ్మణవీధి, కరీంనగర్
6. డా. పి. సుధాకర్ రెడ్డి, మదనపల్లి.
7. కుమారి సి.వి. నాగమణి, మోచంపేట, కడప.
8. జి. వెంకటేశం, అనంతపురం.
9. కుమారి వి. సుప్రియ, ఎక్స్‌రే క్లినిక్, జగ్గయ్యపేట.
10. బి రమేష్‌కుమార్, దూద్ బౌలి, హైదరాబాదు.




హెల్త్ క్విజ్ నంబరు 40 లో ప్రశ్నలకు జవాబులు హెల్త్ క్విజ్ నంబరు 42 తోబాటు ప్రచురించగలము

సారథి నావెంటపడి వేధించిన మాట నిజమే. కానీ అతనికీ-నాకూ ఏ సంబంధమూ లేదు. ఇదివరలో గిట్టని వాళ్ళు పన్నాగం." ఆమె కళ్ళు వర్షిస్తున్నాయి.

"నీ ప్రస్తుత ప్రియుడు చైతన్య గాడి వ్యామోహంలో పడి తనని నిర్లక్ష్యం చేస్తున్నావని మొరపెట్టుకుంటున్నాడు చదువుకో."

"అక్కర్లేదు. వస్నిందుకండీ ఇలా చిత్రవధ చేస్తారు? మీమాట మేరకు ఇక్కడ్నించి వెళ్ళిపోతాను. కానీ నాకు ఏ పాపమూ తెలీదనివమ్మండి." ఉత్తరం చదవకుండానే కవరు ముక్కలుగా చింపేసింది.

"వెళ్ళకపోతే ఇంకా ఉందామనుకుంటున్నావా? నా పరువు బజారుపాలు చేశావ్. కులటా!"

సోఫాలో శోకదేవతలా కూలబడిపోయింది శాంతి. స్పృహ వచ్చేసరికి ఎదురుగా పనిచేసే కుర్రాడు రాముడు భయపడుతూ నిలబడి ఉన్నాడు. ఏమిటన్నట్లు కుర్రాడివైపు చూసింది శాంతి.

"సెమించండి అమ్మగోరు, మన ఈధి గోడల నిండా ఏమో రాతలున్నాయి. సూత్తారని.."

యాంత్రికంగా వీధిలోకి నడిచింది శాంతి.

"ప్రియుడ్ని మొగుడి మీదికి ఉసికొల్పిన కులట"

"శాంతి—చైతన్యల ప్రేమాయణం పాపం విశ్వం"

"ఓసే శాంతీ! నీకెంత మంది ప్రియుళ్ళు?"

మసి బొగ్గుంతో గోడల నిండా రకరకాల రాతలు— బొమ్మలు! శాంతికి మంచున్న నేల కిందికి కుంగిపోతున్నట్లు, ప్రపంచం తన చుట్టూ తిరుగుతున్నట్లు.

ఆ సాయంత్రం విశ్వం, రేఖ ఆనందంగా ఇంట్లో అడుగు పెట్టేసరికి ఇంట్లో శాంతి కన్పించలేదు. విశ్వం ఇల్లంతా వెతికాడు. చివరికి బెడ్రూము దగ్గరికి వెళ్ళి చేరవేసి ఉన్న తలుపు తీశాడు. ఎదురుగా బిగిసిన గుప్పిట్లో కాగితం మడతతో దూలానికి వేలాడుతున్న శాంతి శవం....

తడబడుతున్న చేతులతో చీటీతీసి చదివాడు. "శ్రీవారికి నమస్కారం. ఆత్మహత్య పిరికితనం అని తెలుసు. కానీ, గత్యంతరం కనిపించలేదు. గోడలమీద రాతలు, ఉత్తరాలు, మీరూ రేఖా కలిసి చేసిన పన్నాగమని నా కర్థం అయింది. మీ ఆనందానికి అడ్డురావడం నాకిష్టం లేదు. స్త్రీకి ప్రాణం కంటే మానం, అభిమానం ముఖ్యం. భార్యకి కావలసింది భర్త జాలి కాదు—ప్రేమ. అది మీనుంచి పొందలేక మీమాట ప్రకారం వెళ్ళిపోతున్నా శాశ్వతంగా—నిర్భాగ్యురాలు శాంతి"

కన్నీటి తెరల మధ్య శాంతి ఆకారం కన్పిస్తోంది—

ప్రగతికి ప్రశ్నార్థకంగా—

యువతరం ఆదర్శాలకు సవాలుగా—

నేటి తరాల విప్లవానికి కావాల్సిన ఆవేశానికి ప్రతీకగా—

దేగబారిన పడిన పావురంలా కాదు—

పులి పంజాలో చిక్కుకున్న లేడిలా కాదు—

వధ్యశాలలో నీక ఉత్తరించబడిన కంచిమేకలా—

*